RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 283 పేజీలు : 7 వెల: రూ : 2 శనివారం, 2 - మార్చి 2024

# హైదరాబాద్ మరో ఘనత..



## త్వరలో పౌర విమానయాన పరిశోధనా కేంద్రం ప్రారంభం

దేశంలోనే ముఖ్య సిటీ అయిన హైదరాబాద్ అన్ని రంగాల్లో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. వైద్య, వైద్, ఉపాధి రంగాలకు కేరాఫ్ అడ్రస్ హైదరాబాద్. ఇక భాగ్య నగరం విమానయాన సేవల్లోనూ ముందుండబోతోంది. ఈ మేరకు మార్చి 5న హైదరాబాద్ లో అంతర్జాతీయ స్థాయి పౌర విమానయాన పరిశోధనా కేంద్రం (సీఏఆర్ వో) దేశంలోనే తొలి 'గృహ-5' ప్రామాణిక భవనం ప్రారంభంకానుంది. ఈ మేరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభంకాబోతోంది. ఇక ఆదిలాబాద్ లో రూ.6 వేల కోట్లతో ఎన్టీపీసీ నిర్మించిన 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మార్చి 4న ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.మోడీ ప్రభుత్వంలో తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్న ఈ నగరానికి ఇకపై కారోతో మరో ఘనత దక్కుతుందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల పౌరవిమానయాన పరిశోధన సంస్థ పౌరవిమానయాన రంగంలో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో బేగంపేట విమానాశ్ర-యంలో ఏర్పాటు కానుంది. ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కేంద్రాన్ని తొలిసారిగా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని, రాబోయే రోజుల్లో విమానయాన రంగంలో జరగబోయే సాంకేతిక మార్పులకు అవసరమైన అత్యాధునిక, సాంకేతిక పరిశోధనలు నిర్వహిస్తామన్నారు.ఎయిర్ పోర్ట్స్ అండ్ ఎయిర్ నావిగేషన్ రీసెర్చ్ ఫెసిలిటీస్, ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ కమ్యూనికేషన్స్ డొమైన్ లో సిమ్యులేటర్లు, విజువలైజేషన్ అండ్ అనాలిసిస్ ల్యాబ్స్, సర్వైలెన్స్ ల్యాబ్స్ నావిగేషన్ సిస్టమ్స్, సైబర్ సెక్యూరిటీ అండ్ థ్రెట్ అనాలిసిస్ ల్యాబ్స్, డేటా మేనేజ్ మెంట్ సెంటర్, ప్రాజెక్ట్ సపోర్ట్ సెంటర్, సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ అండ్ టూల్స్ సెంటర్, నెట్ వర్క్ ఇన్ ఫ్రా సెంటర్ ఉన్నాయి. మార్చి 5న మోదీ ఈ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు.

# చంద్రబాబు, పవన్‌తో యుద్ధం చేయాల్సి వస్తోంది

## - ఏపీ సీఎం జగన్



డీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్‌కళ్యాణ్‌పై ఏపీ సీఎం జగన్ మరోసారి విరుచుకుపడ్డారు. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడితే వాళ్లు తప్పంటున్నారని తెలిపారు. పేదల పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదివితే తప్పా అని ప్రశ్నించారు. కృష్ణా జిల్లా పామర్రులో శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో విద్యాదీవెన నిధులను సీఎం జగన్ విడుదల చేశారు. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.708.68 కోట్లను జమ చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. పెత్తందారులకు ఓ ధర్మం.. పేదవాళ్లకు మరో ధర్మమా? అని నిలదీశారు. పెత్తందారులు, పేదలకు మధ్య యుద్ధం జరుగుతోందని అన్నారు. అహంకార భావజాలంతో ఉన్న చంద్రబాబులాంటివాళ్లు పెత్తందారులవైపు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకురావాలని ఆరాటపడుతుంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో యుద్ధం చేయాల్సి వస్తోందని వైఎస్ జగన్ అన్నారు. వీళ్లెవరి పిల్లలు తెలుగు మీడియంలో చదవడం లేదని.. ప్రభుత్వ బడుల్లో పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం పెడితే మాత్రం నానాయాగీ చేసి మన మీద యుద్ధమే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు ఉండొచ్చు.. కానీ పేద పిల్లలకు జగన్ ట్యాబ్‌లు ఇస్తే మాత్రం ఏవేవో చూస్తూ చెడిపోతున్నారని యాగీ చేస్తున్నారని మండిపడ్డారు. మన పిల్లలు పేదలుగానే ఉండిపోవాలన్న వారి మనస్తత్వానికి ఇవన్నీ నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. విద్యారంగంలో పెత్తందారులకు, పేదలకు మధ్య క్లాస్ వార్ నడుస్తోందని అన్నారు. డబ్బున్నోళ్లకు, లేనివాళ్లకు యుద్ధం జరుగుతోందని చెప్పారు. మీ అన్నగా మీ తరఫున విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చానని అన్నారు.ప్రభుత్వ బడులను నీరుగార్చింది చంద్రబాబు నాయుడే అని జగన్ ఆరోపించారు. తన కార్పొరేట్ సంస్థలు నారాయణ, చైతన్యలను పోషించింది చంద్రబాబు నాయుడే అని అన్నారు. జగన్ అనే ఒక్కడు తప్పుకుంటే జరిగే నష్టమేంటనేది ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు. పిల్లల చదువులు ఉండవు, ఇంగ్లీష్ మీడియం ఉండదు.. పిల్లలను పట్టించుకునే పరిస్థితే ఉండదని అన్నారు. రాబోయే రోజుల్లో ఇంటికి కేజీ బంగారం, బెంజ్‌కారు ఇస్తామని కూడా వస్తారని.. అప్పుడు మీ ఇంటికి ఎవరు మంచి చేశారో ఆలోచన చేయాలని సూచించారు. మీకు మంచి జరిగి ఉంటే మీ అన్నకు తోడుగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా ఉండండి అని పిలుపునిచ్చారు.

# హైలైట్స్

## సకల దేవతలను ఆహ్వానిస్తూ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ..

## పండితుల విశేష పూజలు



వాస్తవ తెలంగాణ న్యూస్ : శ్రీశైలంలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్ర వారం సాయంత్రం ఆలయంలో బేరీ తాండవంతో సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణ ధ్వజ పటావిస్కరణ, అంకురార్పణ పూజలు నిర్వహించారు శివరాత్రి స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ఈవో పెద్దిరాజు.ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్య శైవ క్షేత్రం శ్రీశైలం. నంద్యాల జిల్లాలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటైన శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలకు మహాశివరాత్రి స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్ దేవస్థానం ఈవో పెద్దిరాజు దంపతులు, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్ర వారం సాయంత్రం ఆలయంలో బేరీ తాండవంతో సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణ ధ్వజ పటావిస్కరణ, అంకురార్పణ పూజలు నిర్వహించారు. ముందుగా ఉత్సవ నిర్వాహకుడైన చండీశ్వరుడిని పల్లకిలో ఊరేగిస్తూ ఆలయ ప్రదక్షిణ చేసి ధ్వజస్థంభం వద్దకు వైభవంగా తీసుకువచ్చారు.వేద మంత్రోచ్చారణలతో అర్చకులు వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సకల దేవతలను ఆహ్వానించారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా వేదమంత్రోచ్చారణలతో ఆహ్వానించిన శివరాత్రి ఫెస్టివల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు దంపతులు, ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శివరాత్రి బ్రహ్మోత్సవాల ధ్వజపటన్ని ఆవిష్కరించారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు.

## తెలంగాణ 'గురుకుల' టీజీటీ పోస్టుల తుది ఫలితాలు విడుదల..

### సబ్జెక్టుల వారీగా ఎంపికైన వారి వివరాలివే!




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 4,020 టీజీటీ పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్ష తుది ఫలితాలను గురుకుల నియామక బోర్డు విడుదల చేసింది. ఈ మేరకు ఫలితాలను గురుకుల నియామక బోర్డు శుక్రవారం రాత్రి (మార్చి 1) వెల్లడించింది. కాగా టీజీటీ పోస్టులకు గతేడాది ఆగస్టు 3 నుంచి 23వ తేదీ వరకు రాత పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో మెరిట్ సాధించిన హైదరాబాద్, మార్చి 2: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 4,020 టీజీటీ పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్ష తుది ఫలితాలను గురుకుల నియామక బోర్డు విడుదల చేసింది. ఈ మేరకు ఫలితాలను గురుకుల నియామక బోర్డు శుక్రవారం రాత్రి (మార్చి 1) వెల్లడించింది. కాగా టీజీటీ పోస్టులకు గతేడాది ఆగస్టు 3 నుంచి 23వ తేదీ వరకు రాత పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో మెరిట్ సాధించిన అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలకు ఎంపిక చేశారు. వారందరికీ ఫిబ్రవరి 27, 28 తేదీల్లో ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసిన బోర్డు తాజాగా ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాలను అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచింది. ఎంపికైన అభ్యర్థుల జాబితాను సబ్జెక్టుల వారీగా ఇక్కడ చెక్ చేసుకోవచ్చు.

# తెలంగాణ ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## ఒక్క నిమిషం నిబంధన సడలించిన ఇంటర్ బోర్డు




విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా చేరుకుంటే ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌ను అనుమతించాలని ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు ఆయా జిల్లాల అధికారులకు, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు సూచించారు. అయితే గతంలో ఒక్క నిమిషం నిబంధన ఉండగా, దానిని సడలించింది ఇంటర్ బోర్డు. ఉదయం 8.45 కల్లా ఎగ్జామ్ సెంటర్స్ కు చేరుకోవాలని సూచించిన ఇంటర్ బోర్డు.. ఐదు నిమిషాల పాటు ఆలస్యమైనా అనుమతిస్తామని తెలంగాణ ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. ఒక్క నిమిషం నిబంధన సడలించిన ఇంటర్ బోర్డు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షలకు విద్యార్థులు ఉదయం 8:45 గంటలకు తమ పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 9 గంటల తర్వాత ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ కు అనుమతి చేస్తామన్నారు. నిర్దిష్ట కారణాల వల్ల విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా చేరుకుంటే ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌ను అనుమతించాలని ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు ఆయా జిల్లాల అధికారులకు, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు సూచించారు.అయితే గతంలో ఒక్క నిమిషం నిబంధన ఉండగా, దానిని సడలించింది ఇంటర్ బోర్డు. ఉదయం 8.45 కల్లా ఎగ్జామ్ సెంటర్స్ కు చేరుకోవాలని సూచించిన ఇంటర్ బోర్డు.. ఐదు నిమిషాల పాటు ఆలస్యమైనా అనుమతిస్తామని తెలిపింది. కాగా, ఇటీవల ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యతో సడలింపు ఇచ్చింది. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 29వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. అయితే ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేని కారణంగా కొంత మంది విద్యార్థులు రాలేకపోయారు. ఓ విద్యార్థి పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా రావడంతో అధికారులు పరీక్ష రాసేందుకు ఆ విద్యార్థికి అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై స్పందించిన తెలంగాణ ఇంటర్ బోర్డ్ ఒక్క నిమిషం నిబంధనను సడలిస్తూ నిర్ణయం తీసుకుంది.

# పేదలకు వరం గృహజ్యోతి పథకం: పరమేశ్వర్ రెడ్డి






-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, మార్చి 01 ( వాస్తవ తెలంగాణ ):రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద మధ్యతరగతి వర్గాలకు వరంగా మారుతున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధినే ధ్యేహంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలు సందర్భంగా శుక్రవారం చిలుకానగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే రెండు పథకాలు అమలవుతుండగా కొత్తగా మరో రెండు పథకాలు అమల్లోకి రావడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి గారు ,బజారు జగన్నాథ్ గౌడ్ ,ఆగం రెడ్డి ,నల్లవెల్లి మహేష్ ముదిరాజ్ ,ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్ ,బూర్గుల రమేష్ గౌడ్ ,బొట్టు రాజేష్ ,మంచాల రఘు గారు ,పల్లె రమేష్ గౌడ్ ,మహిళా కాంగ్రెస్ నాయకులు సుశీల గారు ,అమర్ ,సత్యం ,పాస్తా శ్రీరాములు ,దండుగల శంకర్ ,గండికోట గణేష్ ,శ్రవణ్ ,జగదీష్ ,కిరణ్ కుమార్ దేవిడ్ ,సుదుగు భాస్కర్ రెడ్డి ,రమేష్ ,రాజేష్ ,రాధా కృష్ణ ,ప్రేమలత ,గీత ,శోభ రెడ్డి ,సంధ్య ,విజయ ,నీళ్ల ,భాగ్యలక్ష్మి ,జోతి ,రమాదేవి ,సునీత ,పూర్ణిమ ,లలిత ,మౌనిక ,లక్ష్మి ,బి .సి సెల్ ,ఎస్ సి సెల్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయం చేయొద్దు

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, మార్చి 01 ( వాస్తవ తెలంగాణ ):కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కేటీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి తోపాటు 200 మంది నాయకులు మేడిగడ్డకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా కేసీఆర్ నిర్మించారని కొనియాడారు. రాష్ట్రంలో కరవు లేకుండా చేసేందుకే కాళేశ్వరం నిర్మించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో జరిగినట్లు.. లేనిది ఉన్నట్టు చూపుతోంది. మేడిగడ్డ ఆనకట్టలోని 84 పిల్లర్లలో 3 మాత్రమే కుంగాయి. లోపాలను సవరించాలి కానీ.. రాజకీయం చేయొద్దు" అని లక్ష్మారెడ్డి అన్నారు.

# 199/1లో బోరుతో పాటు షెడ్డు వేసిన కాంగ్రెస్ నేత సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై కేసు నమోదు

జవహర్ నగర్, మార్చి 01 ( వాస్తవ తెలంగాణ ):కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంత సర్వేనెంబర్ 199/1 లో బోరుతో పాటు షెడ్డు వేసిన కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై జవహర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో స్టేడియం కోసం కేటాయించిన భూమి అందులో అంతర్భాగమైనటువంటి స్మశాన వాటిక ఉన్న విషయం విధితమే. ఈ పరిసరాలలో ప్రభుత్వ భూములు చాలా మటుకు కబ్జాకు గురికావడంతో అధికారులు కనీసం మిగిలి ఉన్న భూమి నైనా కాపాడాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగా గతంలో ఇక్కడ పనిచేసిన ఎమ్మార్వో మతిన్ జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే వారు ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని కఠినమైన చర్యలు తీసుకోవాలని భావిస్తూ సర్వేనెంబర్ 199/1 లో అక్రమంగా బోరు వేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు రేకుల షెడ్డు వేసినందుకు ఎమ్మార్వో కంప్లైంట్ ప్రకారం పోలీస్ శాఖ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తూ ప్రభుత్వ భూములు కాపాడే విషయంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయి పనిచేస్తుందని భావించడానికి ఈ ఎఫ్ ఐ ఆర్ ఐ



నిదర్శనం. అధికారం ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలో చేరడం ఆయన నైజమని పలువురు ఆరోపిస్తున్నారు.

# చిలుకా నగర్ శివాలయంలో ఆలయ హుండీ లెక్కింపు

## -హుండీ ఆదాయం రూ.1,19,700





చిలుకానగర్, మార్చి 1 ( వాస్తవ తెలంగాణ ):శ్రీ చిలకేశ్వర ఆంజనేయ గాయత్రి దేవస్థానం చిల్కానగర్ శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం భక్తులు హుండీ లో సమర్పించిన హుండీ ఆదాయం రూ. 1,19,700/- వచ్చిందని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ , కమిటీ సభ్యులు తెలిపారు ఈకార్యక్రమంలో శివాలయం కమిటీ సభ్యులు బూర్గుల రమేష్ , గోనె అంజయ్య, అర్. బలరాం, పైడిపాల గౌరయ్య, బొలబోయిన కృష్ణ, గోనె శ్రీకాంత్, పాల్వంచ విఠల్, మొట్టె పున్నంరాజు, కొంపల్లి రవీందర్, వైద్యుల వీరారెడ్డి, గుర్రాల బీమ్మయ్య, ఈరెల్లి రవీందర్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, అశోక్ చారి, గడ్డం కృష్ణారెడ్డి, పిట్లల శ్రీరాములు, వాసు , శివ, డప్పు దత్తసాయి, తెలంగాణ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన

## ప్రారంభించిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం హైమక్స్ లైట్ సీసీ రోడ్డు ప్రారంభించిన నారాయణఖేడ్ నియోజకవర్గం శా-సనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ మోహన్ రెడ్డి.. వెంకట్ నాయక్ మాజీ సర్పంచ్. చందర్ రావ్.నారాయణరావు బాబురావు. శ్రీకాంత్ ఆకాష్. గుండె రావు పాటిల్. సుధాకర్. వినోద్ రావు.భారత్ . పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వరం జగనన్న విద్యాదీవెన

**- కళాశాల ఫీజులు విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.**

**- జిల్లాలో 46648 మంది విద్యార్థులకు రూ. 35.73 కోట్లు విడుదల.**

**- జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ**




నెల్లూరు, మార్చి 1(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : విద్యార్థులకు ఉన్నత విద్యపై భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా జిల్లాలో 46648 మంది విద్యార్థులకు రూ. 35.73 కోట్లు నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేసినట్లు జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కృష్ణా జిల్లా పామర్రు నుంచి జగనన్న విద్యాదీవేన నిధులను ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి తల్లుల ఖాతాలకు జమ చేశారు. నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ , మేయర్ స్రవంతి, అధికారులు, విద్యార్థులు వర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ అరుణమ్మ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థిక కష్టాలతో తమ పిల్లలను ఉన్నత విద్య చదివించడానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారు కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించేలా ప్రవేశపెట్టిన జగనన్న విద్యా దీవెన పథకం విద్యార్థులకు ఓ వరంలా మారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2023-24 మొదటి త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు రూ. 708.68 కోట్ల ఫీజుల మొత్తాన్ని ముఖ్యమంత్రి జమ చేయడం చారిత్రాత్మక నేపద్యమన్నారు. పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం సామాజిక బాధ్యతగా భావించిన ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. జగనన్న విద్యాదీవెన ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత విద్యాభ్యసించి గొప్ప ఉద్యోగాలు పొంది తమ కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక గుర్తింపు : మేయర్ స్రవంతి మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులతో ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని మేయర్ స్రవంతి అన్నారు. పోటీ ప్రపంచంలో నిలబడి మన విద్యార్థులు కూడా ఉన్నత అవకాశాలు పొందేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన అనేక సంస్కరణలు ఎంతో ఉపయోగపడునున్నట్లు చెప్పారు. జగనన్న విద్యా దీవెనతో పదో తరగతి వరకే చదివి ఆపేసే గ్రామీణ విద్యార్థులతో పాటు, పట్టణ ప్రాంతాల్లోని మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించే ఇబ్బందులు తప్పాయన్నారు. జగనన్న విద్యాదీవెనతో ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య చదివే అవకాశం కలిగి, బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమమైందన్నారు. విద్యార్థులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో లవన్న, సోషల్, బీసీ వెల్ఫేర్ అధికారులు రమేష్, వెంకటయ్య, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్. ఓ. వాటర్ ప్లాంట్ ప్రారంభించి కుందనపల్లి గ్రామానికి మంచినీటి సదుపాయాన్ని కల్పించిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,రామగుండం రూరల్ అంతర్గాం మండలంలోని కుందనపల్లి గ్రామంలో కుందన్ పల్లి తాగునీటి వసతి సౌకర్యార్థం గతంలో తాగునీటి కొరకై ఎన్నో అవస్థలు పడినటువంటి సందర్భంలో 3 వేల కుటుంబాలు మంచి నీరు తాగే విదంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్టిపిసి వారి సౌజన్యంతో సి.ఎస్.ఆర్. సి.డి నిధులతో 14 లక్షల రూపాయలతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా త్రాగునీటి వసతిని ప్రారంభించి కుందనపల్లి గ్రామస్తులకు ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చిన అన్నివేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలియజేయడం జరిగినది. మంచినీటి వసతి సదుపాయాన్ని ఏర్పాటు చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్. టి.పి.సి. యాజమాన్యం అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ ఉన్నత స్థాయి నాయకులతోపాటు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయండి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మనబడి నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పేరెంట్స్ కమిటీ.సభ్య లకు ఉదయగిరి ఎంఈఓ షేక్ మస్తాన్వలి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరెంట్స్ కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ చూపించి నాణ్యత ప్రమాణాలు తో ఈ నెల 15వ తేదీ లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు మండలంలోని 24 పాట్టశాలలకు రూ 75.97 లక్షలు పేరెంట్స్ కమిటి ఖాతాలో జమైనట్లు చెప్పారు .

## ఎమ్మెల్యేను కలిసి తమ బాధలను ఎమ్మెల్యే కి వివరించి వినతి పత్రం ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఆరు వందల అరవై మంది.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా, శుక్రవారం రోజు స్థానిక గాంధీనగర్ లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ను డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు 660 మంది కలిసి బాధలను ఎమ్మెల్యే కి వివరించి వినతి పత్రం అందజేయడం జరిగింది గత ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు వెలువడిన నోటిఫికేషన్ ఆధారంగా మేము అందరమూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించడం జరిగింది దరఖాస్తుల పరిశీలన అనంతరం సంబంధిత అధికారులతో పూర్తి స్థాయి విచారణ చేపట్టి పేదలైన లబ్ధిదారులను గుర్తించడం జరిగింది కానీ వేల సంఖ్యలో దరఖాస్తులు రావడంతో లబ్ధిదారులను డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఈ డ్రాప్ పద్ధతి 16-03-2023 స్థానిక జిఎం కాలనీలోని సింగరేణి %=+% 1 కమ్యూనిటీ హాల్ నందు జిల్లా కలెక్టర్ పెద్దపల్లి రామగుండం తహసిల్దార్ మరియు ఇతర సంబంధిత ప్రభుత్వాధికారులు హాజరైన దరఖాస్తుదారుల సమక్షంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా డ్రా తీసి 660 మంది నిరుపేద లబ్ధిదారులమైన మమ్ములను ఎంపిక చేయడం జరిగింది ఈ ఎంపిక



జరిగి దాదాపు ఏడాది కావస్తున్నా మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయకుండా కాలయాపన చేసినారు అయితే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నైనా మా 660 మంది నిరుపేద లబ్ధిదారులకు తప్పక న్యాయం జరుగుతుందని స్థానిక రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కి ఉమ్మడిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది లబ్ధిదారులలో అయోమయం ఉండి లబ్ధిదారులు ఇద్దరు హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది ఉన్నవాళ్లు కూడా ఎంతో బాధతో ఏం అర్థం కాని పరిస్థితి ఏర్పడింది డ్రా ద్వారా ఎలాంటి అవినీతి జరగకుండా పారదర్శకంగా ఎంపిక జరిగింది కాబట్టి ఎమ్మెల్యే చొరవ తీసుకొని కిరాయి ఇండ్లలో ఉంటున్న మాకు సొంత ఇంటికల నెరవేర్చగలరని కోరారు.

## శాసన సభ్యులు మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని కలసిన రామగుండం నియోజక వర్గంవివిధ సంఘాల ప్రతినిధులు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజక వర్గం అభివృద్ధి కోసం126 కోట్ల బడ్జెట్ ను మంజూరివివిధ సంఘాల ప్రతినిధులు చేయించిన రామగుండం అభివృద్ధి ప్రధాత రామగుండం శాసన సభ్యులు మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని క్యాంప్ కార్యాలయంలో కలిసి అభినందనలు,కృతజ్ఞతలు వివిధ సంఘాల ప్రతినిధులు చింతల రాజి రెడ్డి, టీ ఆర్ ఎస్ ఏం ఏ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి,గోదావరిఖని ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమ్మెంతల దేవేందర్ రెడ్డి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## ఏ ఎల్ సి నీ రామగుండంలో నియమించాలి! ఇఫ్ట్ డిమాండ్!ఐ కృష్ణ,(టి జి ఎల్ బి కే ఎస్ )ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ( సెంట్రల్) గారిని వేరే ప్రాంతానికి బదిలీ చేసి సంవత్సరకాలం గడుస్తుంది ఇప్పటివరకు మరొక అధికారిని నియమించకపోవడం హైదరాబాదులో ఉన్నటువంటి ఏ ఎల్ సి అధికారికి ఇక్కడి బాధ్యతలు ఇన్చార్జిగా ఇచ్చారు! ఆ అధికారి ఇక్కడికి రావడం లేదు. దీనితో రామగుండం పారిశ్రామిక ప్రాంత లో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి జమాన్యాలపై ఫిర్యాదు చేయడానికి వివాదాల పరిష్కారానికి స్థానికంగా స్థానికంగా అధికారి లేకపోవడంతో రామగుండం పారిశ్రామిక ప్రాంతం, మంచిర్యాల, మందమర్రి బెల్లంపల్లి, ఇతర సెక్టార్లకార్మికులు కార్మిక సంఘాలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. హైదరాబాద్ వెళ్లి రావడం ఖర్చులతో కూడుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. దీనిపై తేదీ 29. 2. 24న రీజనల్ లేబర్ కమిషనర్ ని కలిసి వారి దృష్టికి ఈ సమస్య పరిష్కారం చేయాల్సింది గా కలిసి విజ్ఞాపన పత్రము ఇవ్వడం జరిగింది డిప్యూటీ లేబర్ కమిషనర్ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇక్కడ ఏ ఎల్ సి ని నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము!అని కోరారు.

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు, దేశం నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి

### - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగితే గురువులకు గౌరవంతో పాటు తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చి నట్లే- ఎమ్మెల్యే మక్కన్ సింగ్ నేడు ఉషోదయ హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీడుకోలు పార్టీ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగల అధ్యక్షులు, ఉపాధ్యాయూ లు నాయకులు కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు



## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్

ఆరు గ్యారెంటీలలో భాగంగా 500 కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించబోతున్నాం - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సమావేశంలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వంలో ఉన్న లిబి.ఆర్.స్. ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి ఎక్కడ కూడా నెరవేర్చలేదని కేవలం మోసపూరిత మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించిందని ఇవాళ ప్రజలంతా ఇట్టి విషయాలను గమనించే లికాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వం కట్టబెట్టారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు లిమహాలక్ష్మి పథకము, ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల రూపాయల వరకు నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య భీమా అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మిగిలిన నాలుగు గ్యారెంటులను రాబోయే వంద రోజుల్లో తప్పకుండా అమలు చేస్తామని అలాగే ప్రతి నిరుపేద కుటుంబం ఆర్థిక భారంతో బాధపడకుండా ఉండేందుకు ఆడపిల్లకు పెళ్లి చేసిన సందర్భంలో త్వరలోనే కళ్యాణ లక్ష్మి పథకం కింద షాదీ ముబారక్ పథకం కింద 1లక్ష రూ"ల తో పాటు ఒక తులం బంగారం అందజేస్తామని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది.అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా ప్రభుత్వ అధికారులు రామగుండం తహసిల్దార్ అలాగే మరియు ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో లబ్ధిదారులకు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం కింద 76 చెక్కులు అందజేయడం జరిగినది, కళ్యాణ లక్ష్మి పథకం కింద అందించే 1,00,116/- రూపాయలతో మొత్తం చెక్కుల విలువ సుమారుగా డెబ్బయి ఆరు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల పదహారు రూపాయలు అందజేయడం జరిగినది అనంతరం లబ్ధిదారులకు భోజన వసతి ఏర్పాటు చేసి స్వ-యంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ భోజనం వడ్డించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామగుండం కార్పొరేషన్ కార్పొరేటర్స్, బీసీ సెల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మైనార్టీ సెల్ అధ్యక్షులు మహిళా విభాగం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు అలాగే లబ్ధిదారులతో పాటు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ కేంద్రమంత్రి కాకా వెంకట స్వామి మనవడు వంశీకృష్ణ రోషి లపెళ్లిరోజు సందర్భంగా అమ్మ పరివారం అనాధ ఆశ్రమంలోఅన్న దానం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,శుక్రవారం రోజు న స్థానిక విటల్ నగర్ లో అమ్మ పరివారం అనాధ ఆశ్రమంలో మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకట స్వామి మనవడు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ గడ్డం వంశీ కృష్ణ రోషి ని వివాహ వార్షికోత్సవ వేడుకలు కాంగ్రెస్ యువ నాయకులు మగ్గిడి దీపక్ ఆధ్వర్యంలో అమ్మ పరివార్ ఆశ్రమం లో ఘనముగా జరిగినాయి ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర పీసీసీ నాయకులు గుమ్మడి కుమారస్వామి హాజరై వంశీ కృష్ణ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గా పోటి చేసి తాతకు తగ్గ మనవడిగా పేరు ప్రాఖ్యతలు తెచ్చుకోవాలని వారు చెప్పడం జరిగింది ఇంకా ఈరోజు కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పంజా శ్రీనివాస్, గడ్డం మధు, భీమ్ సందేశ్ మరియు ఆశ్రమ



నిర్వాహకులు నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మాజీ జాతీయ అధ్యక్షులు బంగారు లక్ష్మణ్ పదవ వర్ధంతి సందర్భంగా పండ్ల పంపిణీ

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,శుక్రవారం రోజు స్థానిక గోదావరిఖని స్వర్గీయ %దీఫ్రీ% మాజీ జాతీయ



అధ్యక్షులు బంగారు లక్ష్మణ్ గారి 10 వ వర్ధ%శీ%తి సందర్భంగా రామగుండం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరియు నాయకుల ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ పెద్దపల్లి రవీందర్ మరియు %దీఫ్రీ% రాష్ట్ర ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ హాజరు అయ్యారు నాయకులు మాట్లాడుతూ కింది స్థాయి కార్యకర్త నుంచి కేంద్ర మంత్రిగా,జాతీయ అధ్యక్షులుగా పార్టీకి సమాజానికి వారు చేసిన సేవలు వెలకట్టలేనివి అని వారి ఆశయాలు నేటి యువతరానికి స్ఫూర్తి దాయకమని తెలుపుతూ గణ నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు ముకిరి రాజు మాతంగి రేణుక ,జక్కుల నరహరి, మాదాసు సుధాకర్ అయోధ్య రవి కొమ్మ శ్రీనివాస్, జనగామశివరం అడ్డూరి రాజేష్, మచ్చ విశ్వాస్ , కాసిపేట సంతోష్ గుండ్రటి మల్లయ్య కుమ్మరి మల్లేష్, హరి గేల శ్రావణ్,ముస్క సంపత్, శ్రీకాంత్ భరత్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది

అయిత శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం మరియు రిటైర్డ్ ఆర్మీ సైనికులకు ఘనంగా సన్మానం నిర్వహించారు ముఖ్య అతిథిగా జడ్పిటిసి బిజెపి రాష్ట్ర నాయకులు కందుల సంధ్యారాణి , విశిష్ట అతిథిగా మిట్టపల్లి రాజేందర్ పాల్గొన్నారు.ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది శిబిరంలో పారిశ్రామిక ప్రాంతంలోని యువకులు రక్త దానం చేశారు ఆర్మీ రిటైర్డ్ సైనికులు 25 మంది రక్తదానం చేసి మానవత్వాన్ని చాటారు సంధ్యారాణి మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత స్థాయి అధికారిగా ఉన్నప్పటికీ తెలంగాణ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని బాలయ్య ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రాంతంలోని ప్రజల ప్రశంసలు పొందుతూ ప్రజల దీవెనలు పొందుతున్నారు దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకొని ప్రజలకు సంబంధించి సమస్యలు ఉంటే పరిష్కరిస్తూ కొత్త పథకాలు కోసం తీసుకువచ్చిన మహోన్నతమైన వ్యక్తి పరికిపండ్ల నరహరి ఐఏఎస్ రాబోయే కాలంలో వారు అనుకున్నవన్నీ సాధించాలని కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మిట్టపల్లి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ మా మిత్రుడు మా అందరిని సేవా కార్యక్రమంలో భాగస్వాములు చేస్తూ ఆలయ ఫౌండేషన్ తీర్చిదిద్ది వేల మందికి అండగా ఉండేలాగా ముందుకు నడుస్తున్న ఈ సందర్భంగా వారు మంచి ఆరోగ్యంతో ఆశయాలు కొనసాగాలని కోరుకుంటున్నారని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు రమేష్ బాబు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి రిటైర్ అయినటువంటి సైనికులకు మా మిత్రుడు పుట్టినరోజు సందర్భంగా వారికి ఘనంగా సన్మానం చేయడం మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చింది అని తెలియజేస్తూ మా మిత్రుడు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ దేశం లో మొదటి స్థానంలో ఐఏఎస్ ఆఫీసర్ గా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యల కోసం పోరాడి ఫౌండేషన్ ద్వారా జన అధికార సమితి ద్వారా ఎంతో మందికి సహాయం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేస్తూ ఎంతో మంది కీ స్ఫూర్తినిచే విదంగా



కార్యక్రమాలు చేపడుతూ ప్రజల గొంతుకై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు వారు అనుకున్నవి అని సాధించి దేవుడు ఇవ్వాలని కోరుకుంటూ మా మిత్రుడు నరహరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.రిటైర్డ్ ఆర్మీ సైనికులు దేశం కోసం ప్రాణాలు లెక్కచేయకుండా వారి బాధ్యతలు అక్కడ ముగించి కొని ఇప్పుడు సమాజంలో సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆపద ఉన్నదంటే అండగా ఉండడం రక్త దానాలు చేయడం పెద్దపెల్లి జిల్లా ప్రజలు వారిని ప్రశంసిస్తున్నారు.పెద్దపెల్లి జిల్లా రిటైర్డ్ ఆర్మీ చేస్తున్న కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని ఓదెల శ్రీనివాస్ ఎక్కడ ఆపద ఉన్న ముందుంటూ టీమ్ అందర్నీ కోఆర్డినేట్ చేస్తూ ప్రజలకు ఉపయోగపడే కాల్ చేయడం ఎంత గొప్ప విషయమని అయిత శివకుమార్ 32వ డివిజన్ కార్పొరేటర్ అన్నారు. ఈ సందర్భంగా ఓదెల శ్రీనివాస్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.శిబిరంలో 48 యూనిట్లు సేకరించి మంచిర్యాల్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో పరికిపండ్ల రామన్న, మల్కా రామస్వామి హరి రామకృష్ణ, వాసు, శ్యామ్, కన్నం తిరుపతి,చింతకింద నాగరాజు,శ్రీనివాస్,సతీష్, ప్రకాష్,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు, మైస రాజేశం, కొంకటి లచ్చన్న, ఇంగ్లీష్ వెంకట్, రిటైర్డ్ ఆర్మీ సైనికులు, ఆలయ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గోపు ఐలయ్య యాదవ్

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,శుక్రవారం రోజు న స్థానిక లెనిన్ నగర్ లో 26 వ తారీఖు నాడు సోమవారం రోజున అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ తో బస్టాండ్ అడ్డాలో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నటువంటి ఆటో డ్రైవర్ గాజుల చంద్రమౌళి మరణించడం జరిగినది రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ అధ్యక్షులు గోపు ఐలయ్య యాదవ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణమే స్పందించి ₹5000 రూపాయలు ఆర్థికంగా సహాయం చేయడం జరిగినది ఆటో యూనియన్ సీనియర్ నాయకులు ఈర్ల ఐలయ్య నీలారపు రవి ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి గాజుల రాజశేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరెల్లి ఈ విజయ్ కుమార్ కోశాధికారి రేణికుంట్ల సురేష్ అధికార ప్రతినిధి ఎండి సర్వర్ పాషా బస్టాండ్ అడ్డా ఆటో



యూనియన్ నాయకులు ఎలకలపల్లి అంజయ్య గాజుల ప్రభాకర్ ఈర్ల సారయ్య శంకర్ అర్జున్ రవి తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా ధరణి సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :ధ-రణి భూ సమస్యల పరిష్కారానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఆర్డీఓ తాసిల్దారులతో సమావేశం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ధరణి సమస్యలను పరిష్కరించేలా చూడాలని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు,అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2024 నుండి 01-02-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. %అజూఎ%,188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-03-2024 నుండి 01-04-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. %అజూఎ% 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# ఐజీ గా బాధ్యతలు స్వీకరించిన రామగుండం పోలీస్ కమిషనర్,ఎం.శ్రీనివాసులు

వాస్తవ తెలంగాణ న్యూస్ బ్యూరో ఇంచార్జ్ :గత నెల ఫిబ్రవరి 14 వ తేదిన ఐపీఎస్ ల బదిలీ నేపథ్యంలో డిఐజి హోదాలో రామగుండం పోలీస్ కమిషనర్ గా భాధ్యతలు స్వీకరించారు.నేడు తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఐజీగా పదోన్నతి పొందిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఐజీ హోదాలో కమిషనర్ బాధ్యతలు స్వీకరించారు.ముందుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ లో సాయుధ పోలీసుల గౌరవాన్ని స్వీకరించిన పోలీస్ కమిషనర్.రామగుండం పోలీస్ కమిషనర్ తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తూ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఐజీని రామగుండం పోలీస్ కమిషనరేటు చెందిన పెద్దపల్లి డీసీపీ.చేతన, గోదావరిఖని,ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి,ఏసీపీ.జి. క్రిష్ణ, మంచిర్యాల. ఏసీపీ,ఆర్.ప్రకాష్, జైపూర్,ఏసీపీ. వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి,ఏసీపీ. రవి కుమార్, స్పెషల్ బ్రాంచ్, ఏసీపీ.రాఘవేంద్ర రావు,టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, సిసి.ఎస్, ఏసీపీ వెంకటస్వామి, ఏ ఆర్ ఏసీపీ.సుందర్ రావు తో పాటు, ఇన్స్ స్పెక్టర్లు,ఆర్ ఐలు, సబ్-ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.






# బాలాజీ నగర్ లో ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 17వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు గురువారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటిరోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభిషేకం గరుడబేరి ధ్వజారోహణ పూజలను నిర్వహించారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది.

# చెట్లపోతారం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నమూనా మాక్ పోలింగ్.

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:గౌరవ ఎలక్షన్ కమీషన్, విద్యాశాఖాధికారి ఆదేశానుసారం జి.ప.ఉ.పా చెట్లపోతారం , మండలం జిన్నారం,జిల్లా సంగారెడ్డి పాఠశాలలో విద్యార్థులచే నేడు "ఎన్నికల నమూనా" (మాక్ పోలింగ్) విజయవంతంగా నిర్వహించబడినది. పాఠశాలలోని 6 వతరగతి నుండి 10 వతరగతి వరకు విద్యార్థులు మాక్ పోలింగ్ లో పాల్గొన్నారు. విద్యార్థులు



ఎన్నికలలో పోటీదారులుగా, ఎన్నికల సిబ్బందిగా,పోలీసులుగా, పోలింగ్ ఏజెంట్లుగా విధులు నిర్వహించారు. ఓటర్లుగా ఆధార్ కార్డు చూపించి ఓటు హక్కు వినియోగించుకున్నారు.విద్యార్థులకు ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి పేర్కొన్నారు.మాక్ పోలింగ్ నిర్వహణ గురించి విద్యార్థులకు పాఠశాల



సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మానయ్య వివరించి చెప్పారు.



ఎన్నికల అనంతరం పోలింగ్ అయిన ఓట్లను లెక్కించి గెలుపొందిన అభ్యర్థుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాకీర్ హుస్సేన్,సుభాస్కర్,శ్యామ్ సుందర్, లక్ష్మి ప్రసన్న, రాంచంద్రం, శేఖర్, కవిత పాల్గొన్నారు.

# వినియోదారులకు జీరో బిల్లులు అందజేత



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోదారులకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి విద్యుత్ శాఖ సిబ్బంది జీరో బిల్లు రిసిప్టులను శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నరేందర్ గౌడ్, శాఖ సిబ్బంది యాదయ్య, వినోద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# కన్న తండ్రిని కొట్టి చంపిన కసయి కొడుకు

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తండ్రి కొడుకుల మధ్య చిన్న గొడవ కాస్త పెద్దగా మారి తండ్రిని గొడ్డలి కామతో తలపై దాడి చేయడం తో తండ్రి మృతి చెందిన ఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని కూచారం గ్రామానికి చెందిన కొత్తపల్లి చంద్రయ్య (48) ను తన కొడుకు ప్రశాంత్ తాగుడుకు బానిసై జులాయిగా తిరగడంతో ఎన్నిసార్లు చెప్పినా వినకుండా తాగి వచ్చి తండ్రి చంద్రయ్యపై దాడి చేస్తుండేవాడు. గురువారం మధ్యాహ్నం చంద్రయ్య పడుకుని ఉండడంతో ఫ్యాన్ ఆన్ చేసే విషయంలో ఇద్దరికి గొడవ కావడంతో చంద్రయ్యను తన కొడుకు ప్రశాంత్ క్షణికావేశంలో తండ్రి తలపై గొడ్డలి కామతో కొట్టడంతో తీవ్ర గాయాలైన చంద్రయ్యను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా ప్రభుత్వ వైద్యులు హైదరాబాద్ తరలించాలని కోరారు.కానీ చంద్రయ్య కుటుంబ సభ్యులు చంద్రయ్యను ఇంటికి వద్దకు తీసుకొని వెళ్ళాక రాత్రి 11 గంటల సమయంలో చనిపోయాడు. ఈ విషయంపై చంద్రయ్య భార్య కొత్తపల్లి నర్సమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సిఐ కృష్ణ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు . మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ మార్చురికి తరలించినట్లు తెలిపారు.



# ఎమ్మెల్యే ప్రమాదానికి కారణమైన టిప్పర్ గుర్తింపు

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత మృతికి కారణమైన టిప్పర్ను పటాన్ చెరు పోలీసులు శుక్రవారం గుర్తించారు. పోలీసులు టిప్పర్ లారీని సీజ్ చేశారు. యాక్సిడెంట్ జరిగిన పది రోజుల తర్వాత టిప్పర్ను కర్ణాటకలో పోలీసులు సీసీ ఫుటేజీ ద్వారా గుర్తించి పటాన్ చెరు పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. అతి వేగంతో వచ్చిన ఎమ్మెల్యే కారు టిప్పర్ ను ఢీకొట్టడంతోనే యాక్సిడెంట్ జరిగిందని డ్రైవర్ తెలిపినట్లు సమాచారం.




# చెరువులు కుంటలలో ఆయిల్ బాల్స్ విడుదల



బొల్లారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని దామరచెరువు తో పాటు పలు చెరువులో గుంటలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా కమిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్మికులు ఆయిల్ బాల్స్ వేశారు. అదే విధంగా బీసీ లోని ఓపెన్ మురుగు కాలువలలో ఎం. ఎల్ ఆయిల్ పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



వాస్తవ తెలంగాణ న్యూస్ :పటాన్ చెరులో ఈనెల 5వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ చెన్నూరు రూపేష్ శుక్రవారం పరిశీలించారు. ప్రధానమంత్రి సభ కోసం చేయాల్సిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి సభకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# దేవరపల్లి 60 లక్షలతో పాఠశాలను అభివృద్ధి చేసిన సంస్థ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తొగరుపల్లి ఉన్నత పాఠశాలను 60 లక్షల వ్యయంతో నిర్మాణం వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థ అభివృద్ధి చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సంస్థ ప్రతినిధులు అనురాధ, మండల విద్యాధికారి బీమ్ సింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామం మాజీ సర్పంచ్ మౌనిక శ్రీధర్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ధ్యాన కేంద్రం ప్రారంభం





బొల్లారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాలనీలో దత్తు పండరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధ్యాన కేంద్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు ధ్యానం వైపుగా అడుగులు వేయాలని సూచించారు. అప్పుడే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. నిర్వాహకులు కౌన్సిలర్ ను ఘనంగా సన్మానించారు.

# తిరిగి సొంత గూటికి చేరిన ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ యువత నాయకులు ఆనంద్ శుక్రవారం జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ రెడ్డికి ఆమె కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో మోడీని పీఎంగా చూసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లాలో ప్రారంభమైన జీరో బిల్లు ప్రక్రియ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :గ్రోజోతి పథకం కింద సంగారెడ్డి పట్టణంలో జీరో బిల్లు ప్రక్రియను శుక్రవారం విద్యుత్ శాఖ డి ఈ సురేందర్ రెడ్డి ప్రారంభించారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించిన ప్రజలకు జీరో బిల్లును ఆయన అందించారు డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కింద జీరో బిల్లును జీరో బిల్లును ఇస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# స్వంత గూటికి మాజీ ఎమ్మెల్యే వంటేరు...?

కావలి(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి వైసిపిని వీడి తన స్వంత గూడు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. వైసిపి అధిష్టానం ధనవంతులకు, భూకబ్జాదారులకు, మాఫియాలకు చేసే వ్యక్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రజాసేవ చేసేవారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని పలువురు వైసిపిని వీడి తెదేపా తీర్థం పుచ్చుకోవడం విశేషం. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోనుండటంతో నెల్లూరు జిల్లాలో నాయకులు ఎమ్మెల్యే స్థాయి నుండి సర్పంచ్ స్థాయి వరకు వైసిపిని వీడి తెదేపాలో చేరేందుకు క్యూకడుతుండటం విశేషం. విపిఆర్ ముఖ్యఅనుచరుడు నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు తెదేపా తీర్థం 2వ తేదీ పుచ్చుకోనున్నట్లు తెలుస్తుంది. వంటేరు తెదేపా తీర్థం పుచ్చుకుంటే



కావలి, ఉదయగిరి నియోజకవర్గాలలో తెదేపా పటిష్టమయ్యే ఆస్కారం

# వాలంటీర్లకు నగదు పురస్కారం అందచేత

### వాలెంట్రీలకు వందనం కార్యక్రమం



ఉదయగిరి మార్చి 1 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండలం లోని సచివాలయం వార్డు వాలంటీర్లకు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి నగదు పురస్కరాలు అందచేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఉదయగిరి మండలం లో సేవారత్న కు ఐదుమంది వాలంటీర్లు ఎంపిక అయ్యారు. సేవా వజ్ర నియోజకవర్గం అంతటిమీదా ఐదుమందికి దక్కింది. సేవా రత్న అవార్డులు మండలం లోని అనేక మంది వాలంటీర్లకు వచ్చాయి. సేవా వజ్ర 40వేలు,30వేలు,15వేలు నగదు పురస్కారాలను సమన్వయ కర్త చే వాలంటీర్లు అందుకున్నారు. ఈ సందర్భంగా సమన్వయ కర్త మేకపాటి. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు అందించే సేవలు మరువలేనివాని ప్రజలకు ప్రభుత్వ అధికారులకు వాలంటీర్లు వారధి లాంటి వారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్ర ముఖ్య మంత్రి గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలు అందించేందుకు గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి వాలంటీర్ల వ్యవస్థ కు శ్రీకారం చుట్టారని అన్నారు. వారు చేసే సేవలకు వారిని ప్రోత్సహిస్తూ వారికి ఈ చిన్న బహుమతి ఇవ్వటం జరుగుతుందని అన్నారు. మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ కో అప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, ఉదయగిరి సర్పంచ్ సామ్రాజ్యం, మండల కన్వీనర్ గానుగ పెంట పల్లి చీఫ్ మినిస్టర్ ఓబులరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణా రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి అక్కులా రెడ్డి వెంగలరెడ్డి అక్కి భాస్కర రెడ్డి వీరారెడ్డి ఎంపీటీసీలు సుబ్బారెడ్డి మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## 20వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ ఆదాల.

# రూ.43 లక్షల నిధులతో సీసీ రోడ్డు ఏర్పాటు

### ఎంపీ ఆదాలకు ఘనస్వాగతం పలికిన డివిజన్ ప్రజలు





నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 20వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. డివిజన్లోని ఇస్కాన్ టెంపుల్ సమీపంలో రూ. 43 లక్షల నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. డివిజన్లో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి శ్రీఇరుకళల పరమేశ్వరి దేవస్థానం ఛైర్మన్, రాష్ట్ర వై-స్సార్సీపీ సేవాదల్ సెక్రటరీ, 20వ డివిజన్ ఇన్చార్జ్ రావు శ్రీనివాసరావు (ఆర్ఎస్ఆర్) ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆ ప్రాంతంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి 20వ డివిజన్ ఇన్ఛార్జ రావు శ్రీనివాసరావు (ఆర్ఎస్ఆర్)తో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారంను ప్రారంభించారు. అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం ఇంటింటా ఎన్నికల ప్రచారంకు విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఆ డివిజన్ స్థానిక ప్రజలు చిరునవ్వుతో వారి సంపూర్ణ మద్దత్తును తెలియజేశారు. నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల ప్రచారం చేపట్టిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. సందర్భముగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్ని కష్టాలు ఇబ్బందులు ఎదురైనా దృఢ సంకల్పంతో అడుగులు ముందుకు వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా సీఎం జగనన్న ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంను అన్నివిధాల అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న తనను రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని స్థానిక ప్రజలను కోరారు.లి ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డిసిసిబి చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, 20 డివిజన్ ఇన్చార్జ్ తాళ్లూరు సురేష్ బాబు, క్లస్టర్ 2 అధ్యక్ష, ఉపాధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, దువ్వూరు భాస్కర్ రెడ్డి, ఆరుగుంట రాజారెడ్డి, వాకాటి వెంకటరామిరెడ్డి, హరి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శివకృష్ణారెడ్డి, బి కృష్ణారెడ్డి, చెవిరెడ్డి గోపాల్ రెడ్డి, పోలంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, షేక్ రసూల్, వేల్పుల రామ్మోహన్ యాదవ్, సన్నారెడ్డి మురళి రెడ్డి, విజయ భాస్కర్, వేల్పుల రామ్మోహన్ యాదవ్, విజయ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస రాజు, శ్రీనివాసులు రెడ్డి, రఘురాం రెడ్డి, నాగరాజు, శేషారెడ్డి, శ్రీనివాసులు, ప్రకాష్, రూపేష్, మనోజ్, ఏడు కొండలు, లక్ష్మీనారాయణ, రాష్ట్ర బీసీ మహిళ జాయింట్ సెక్రటరీ పెరుమాళ్ళ పద్మజ యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి పోతురాజు రమాదేవి, 20వ డివిజన్ మహిళ నాయకురాలు గొలుసు సరళమ్మ, కడివేటి లక్ష్మీ ప్రసన్న, సువార్త, రాజేశ్వరమ్మ, లక్ష్మి, భాగ్యలక్ష్మి, దుర్గమ్మ, శాంతి తదితరులతో పాటు రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, కార్పోరేటర్లు తాళ్లూరు అవినాష్, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, క్లస్టర్ 1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, మండల వైసీపీ అధికార ప్రతినిధి లంక రామ శివారెడ్డి, సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, వైస్సార్సీపీ నాయకులు వారాల లక్ష్మీనారాయణ, పచ్చా రవి, దారా వంశీ, అలగర ప్రభాకర్ రెడ్డి, పుల్లూరు చంద్రమౌళి,షేక్ నవాబ్ జాన్, నగర వైసీపీ దివ్యాంగుల కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్, ఏ.వినోద్ కుమార్ రెడ్డి, నాగా శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, వై మల్లికార్జున్రెడ్డి, అన్నపరెడ్డి శేఖర్, వై వి రెడ్డి, పామూరు మస్తాన్ రెడ్డి, కొండేటి నరసింహారావు, మద్దాలి శ్రీధర్, మాదా బాబు, చిట్టమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బెల్లంకొండ వెంకయ్య, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పోలియో చుక్కల బాక్సులను పరిశీలిస్తున్న వెంకటసుబ్బయ్య

### పల్స్ పోలియోకు సర్వం సిద్ధం :డాక్టర్ ఎం శివ కల్పన



ఉదయగిరి మార్చి 1వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఈనెల 3 వ తేదీన ప్రారంభించబోయే పల్స్ పోలియో కార్యక్రమానికి సర్వం సిద్ధమని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ ఎం శివ కల్పన తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గండిపాలెం పీహెచ్ పరిధిలో 0-5 సంవత్సరముల చిన్నారులు3605 మందిని గుర్తించామన్నారు. వీరికి ఆదివారం పల్స్ పోలియో బూతులలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 4,5 వ తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయని చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు అందజేయడం జరుగుతుందన్నారు. ఉదయగిరి మండల పరిధిలో 7 ప్రాంతాలను ఐరిస్ ప్రాంతాలుగా గుర్తించామని ఇందులో38 మంది చిన్నారులు కలరని వారికి కూడా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. మండలం మొత్తం 5 రూట్లుగా విభజించి 5 మంది సూపర్వైజర్లను నియమించామన్నారు. గ్రామాల్లో గల తల్లిదండ్రులు వారి పిల్లలకి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడికి వీడుకోలు ఘన సన్మానం



ఉదయగిరి మార్చి 1వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి లోని దళిత కాలనీ ప్రాధమిక పాఠశాల లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన మహమ్మద్ తాహెర్ అలీ హుస్సేన్ అలియాస్ కలీం ను శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఆయనకు ఏర్పాటు చేసిన వీడుకోలు సభలో తోటి ఉపాధ్యాయులు, మండల విద్య అధికారులు ఇద్దరు పూల మాల శాలువా తో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుని గా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రశాంత జీవితం కొనసాగిస్తూ ఆరోగ్యం గా సంతోషం గా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు తల్లి దండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈక్రాఫ్ సామాజిక ముసాయిదా జాబితా ప్రదర్శన



చేజర్ల ఫిబ్రవరి 01 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)రబీ సీజన్ కు గాను సామాజిక తనిఖీ కొరకు ముసాయిదా జాబితాను మార్చి ఒకటి నుండి మార్చి మూడో తేదీ వరకు రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. అందులో బాగంగా శుక్రవారం యనమదాల లోని రైతు భరోసా కేంద్రం వద్ద ప్రదర్శించడం జరిగినది. వాటిలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియ జేయాలని రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ సూచించారు. ఆయన ఆదేశాల మేరకు ఆ శాఖ సిబ్బంది రైతులతో కలిసి యనమదలలో పాల్గొని తెలిపారు.

# అలంకారంకాదు... ఆత్మీయఅభిమానం.

### దళిత హృదయాలను కొల్లగొట్టిన విక్రమ్ రెడ్డి.



(మర్రిపాడు. (ప్రభాకర్ మేకల//వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :పేదవాళ్లుగా పుట్టడాన్ని తప్పు పట్టలేము కానీ పేదవారి గానే చనిపోవడం మాత్రం బాధ్యతారాహిత్యమే" అని బిల్ గేట్స్ అన్నమాట ఒక్కసారి అవలోకించడం కూడా అవసరమే అన్నట్టు నిండు హృదయంతో దళిత వాడలో ఎమ్మెల్యే దప్పు తగిలించుకొని దళితులతో మమేకమై వారికి ఉత్సహన్ని నింపడం ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి కి దళితుల పై ఉన్న ఆదరాభిమానం సమానత్వం నిరూపించడం తప్ప అలంకారం కాదు ఆత్మీయఅభిమానం అంటూ దళితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన గడప గడప కార్యక్రమంలో ఓ గ్రామం దళిత వాడలో దప్పు తగిలించుకొని దళితులతో మమేకమైన దృశ్యాన్ని సామాజిక మాద్యమలలో చూసిన మర్రిపాడు మండలంలోని దళితు వర్గాలు హర్షం వ్యక్తం చేస్తూ కామెంట్ల చిరు జల్లులు కురిపిస్తున్నారు. చావు పుట్టుకల మధ్యన గల నిడివి జీవితం సమర్థవంతంగా, జీవిత సారాన్ని,జీవనయానాన్ని, పేదలు గడపడానికి వైసీపీ సంక్షేమ ప్రభుత్వంలో సాఫీగా జీవితం సాగుతుందని ఆనందం వ్యక్తంచేస్తున్నారు. గమనాలు, ఆటుపోట్లు, అవాంతరాలు, అడ్డంకులు వీటన్నింటిపైనా సమగ్రమైన అవగాహన ఉండడం చాలా అవసరం అంటున్నారు దళితులకు అక్షరాస్యత నిరక్షరాస్యత అనే అంశాలు పెద్ద ప్రతిబంధకాలు కాకపోవచ్చు కానీ పార్టీని సమర్థవంతంగా ప్రస్తుత సాంకేతికతను నివృత్తి చేసుకొని వ్యూహాత్మకంగా నడిపించడంలో విక్రమ్ రెడ్డి దిట్ట అనడంలో సందేహం లేదు అని ఎమ్మెల్యే పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. దళితులుగ మాకు నిరక్షరాస్యత ఉండవచ్చు అయితే నిరక్షరాస్యత అజ్ఞానానికి కొలమానమని చెప్పడానికి ఆస్కారం లేదు. వ్యవహారిక జ్ఞానంతో కుటుంబాలను రాజ్యాలను దేశాలను చక్కదిద్దిన వాళ్ళు కూడా లేకపోలేదు. కనుక సామాజిక జీవితానికి అలవాటు పడి, ప్రాపంచిక పరిజ్ఞానాన్ని పునికి పుచ్చుకొని మానవుడు సంఘజీవి అనే నానుడిని సార్థకం చేయడానికి తన వంతు కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కి ఓటు వేసి గెలిపిస్తామని సార్థక సంక్షేమజీవితాన్ని గడపడానికి ఉల్లాసపడుతున్నట్లు మర్రిపాడు దళిత వర్గాలు చెపుతున్నారు.

## నెర్నూరు కొల్లపనాయుడు పల్లిలో

# విజయీభవ యాత్ర

### అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి



చేజర్ల ఫిబ్రవరి 01 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) రాష్ట్రంలో పేదవర్గాలకు మరోసారి మేలు జరగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డికి అండగా నిలవాలని ప్రజల ఆశీర్వాదంతో రాబోయే సార్వత్రిక ఎన్నకల్లో వైఎస్సార్సీపీ అధికారం చేపట్టడం ఖాయమని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేజర్ల మండలం నెర్నూరు కొల్లపనాయుడుపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విజయీభవయాత్రను నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయీభవయాత్రకు వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. మంగళహారుతలు ఇస్తూ పూలుచల్లుతూ ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి వారిని ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమం ప్రతి గ్రామంలోనూ కనిపిస్తుందని మీకు మంచి జరిగితేనే ఓటు వేయాలంటూ ప్రజలందరిని ధైర్యంగా ముఖ్యమంత్రి అడుగుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ప్రజల అవసరాలు పటిష్టమైన పాలనావ్యవస్థ సేవ ఏర్పాటు చేయలేదని చిన్న వయస్సులోనే రాష్ట్రమంతా తిరిగి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న జగనన్న ఇచ్చిన హామిలతో పాటు చెప్పని వాటిని అమలు చేసి దేశమంతా మన రాష్ట్రం వైపు చూసేలా చేశారన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ శాశ్వత భవనాలనుఏర్పాటు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని సచివాలయ వాలంటీర్ వ్యవస్థలతో ఒక్క రూపాయి అవినీతికి ఆస్కారం లేకుండా ఐదేళ్ల పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిని చేతల్లో చేసి చూపించారని భవిష్యత్తులో కూడా మరింత అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తారని అన్నారు. నెర్నూరు కొల్లపనాయుడుపల్లి గ్రామాల్లో సంక్షేమాభివృద్ధి కోసం డిబిటి రూపంలో 2925 మంది లబ్దిదారులకు రూ. 8.99 కోట్లు అందచేశారని నాన్ డిబిటి రూపంలో మరో రూ. 4.63 కోట్లు అందచేశారని దీంతో ఈ గ్రామాలకు మొత్తం రూ. 13.62 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 10 అభివృద్ధి పనులకు రూ. 40 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని వీటిని ప్రారంభించి పూర్తి చేశారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణలతో 504 మంది రైతులకు 630 ఎకరాల్లో రైతుల సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా దేవాలయానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో నెర్నూరు కొల్లపనాయుడుపల్లి గ్రామస్తులు కోరినట్లుగా ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం గుడి ప్రహరి నిర్మాణంతో పాటు మౌళిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన సచివాలయం రైతుభరోసా కేంద్రం విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రజాప్రతినిధులు నాయకులతో కలసి లాంఛనంగా ప్రారంభోత్సవం నిర్వసించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని కోరిన జగనన్నకు ప్రజలంతా బాసటగా నిలవాలని సంక్షేమ పాలన కొనసాగేలా ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి

# మండల విద్యాశాఖ కార్యాలయానికి బీరువా బహూకరించిన లక్కినేని అశోక్ కుమార్ :



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో పూర్వ %ూదీవీ ఖూ% పాఠశాల నందు గతంలో పదవీ విరమణ చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కినేని అశోక్ కుమార్ ఉదయగిరి మండల విద్యాశాఖ కార్యాలయమునకు పదివేల రూపాయల విలువచేసే బీరువాను వారి తండ్రిగారైన లక్కినేని సత్య ప్రకాష్ జ్ఞాపకార్థం కోసం ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయమునకు బీరువా బహుకరించారు. ఈ సందర్భంగా ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి లక్కినేని అశోక్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ఎక్కిన విద్యార్థులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని బిజ్జంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు విద్యార్థులు గ్రామస్తులు రోడ్డుపై రోడ్డుపై బైఠాయించారు సిపిఎం నాయకులు కాకు వెంకటయమాట్లాడుతూ పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు వీరికి తాగు నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని మధ్యాహ్న భోజన సమయంలో తాగునీరు ఉండటం లేదన్నారు మహిళలు రోడ్డు ఎక్కారు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామ ప్రజలు



# వైసీపీ సీనియర్ నాయకులతో సమీక్ష



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి బలోపేతానికి సీనియర్ నాయకులతో మేకపాటి సమావేశం నిర్వహించారుగెస్ట్ హౌస్ లో ఈ కార్యక్రమం జరిగింది పార్టీలో అంతర్గత విభేదాలు వర్గాలు లేకుండా గెలుపు కోసం పనిచేయాలని రాజగోపాల్ రెడ్డి సూచించారు హక్కుల రెడ్డి సుబ్బారెడ్డి అక్కి భాస్కర్ రెడ్డి ఓబుల్ రెడ్డి వీరారెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ను, కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి కాకాణి





నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చి రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యయనానికి నాంది పలికిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ ,సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పొదలకూరుపరిధిలో రూ. 20.80 లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ను, నుడా నిధులు 17 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ పొదలకూరు గ్రామ పంచాయతీకి 2019 - 2024 మధ్య కాలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల క్రింద 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసామని వెల్లడించారు. సిమెంట్ రోడ్లు,సైడ్ కాలవలు, ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు, సాగునీరు, విద్యుద్దికరణ వంటి సౌకర్యాలను కల్పించామన్నారు. పొదలకూరులో 4.82 కోట్ల రూపాయలతో లే అవుట్లు అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. పొదలకూరులో 1165 కుటుంబాలకు ఒకే విడతలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, మరో 385 కుటుంబాలకు లే అవుట్లు సిద్ధం చేసి వారికి కూడా ఇళ్ల పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని వెరసి1550 మందికి పంపిణీ చేయగలుగుతున్నామన్నారు. విద్యుద్ధీ కరణకు సంబంధించి 2.22 కోట్ల రూపాయలు వెచ్చించామని పేర్కొన్నారు. పొదలకూరు నుండి రాపూరు ప్రధాన రహదారిని 2 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన మేరకు దేశంలోనే పెద్ద ఎత్తున పెన్షన్లను మన రాష్ట్రంలో 59 లక్షల మందికి రు.3,000 /ల వంతున అందిస్తున్నామన్నారు. గ్రామ వాలంటీర్లు ప్రతి నెల ఒకటో తారీఖున ప్రొద్దున్నే తలుపు తట్టి పెన్షన్లను అందించే విధంగా ఏర్పాట్లు చేసిన ఘనత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైయస్సార్ ఆశ్ర పథకం ద్వారా సంఘ బంధాలకు చెల్లిస్తామని మాట ఇచ్చిన ప్రకారం నాలుగో విడతల్లో వారి ఖాతాల్లో నేరుగా జమ చేశామన్నారు. ఒక్క పొదలకూరు లోనే 1076 సంఘ బంధాలకు 33 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామన్నారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా నేరుగా మహిళల ఖాతాల్లో 18.750/- రూపాయల వంతున మూడు విడతలు చెల్లించామని, మరో విడత జమ చేస్తామని తెలిపారు. నేతన్న నేస్తం , కాపు నేస్తం,ఈ బీసీ నేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి, వాహన మిత్ర, వంటి పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు పరచామన్నారు. మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు అండగా నిలవమని, ధైర్యంగా చెప్పిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో, వర్షం వెలిసిన వెంటనే రైతులకు నారుమళ్లు అందించడంలో ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టిందని వివరించారు. పొదలకూరులో మా తండ్రిగారి పేరుతో కాకాని రమణారెడ్డి నగర్ (కె ఆర్ ఎమ్ నగర్ )గా పిలవబడే ఈ ప్రాంతంలో అనేకమంది పేదలు నివసిస్తూ ఉన్నారని, వారికి గతంలో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే సిమెంట్ రోడ్లు , త్రాగునీరు, విద్యుదీకరణ వంటి పనులను చేపట్టి పూర్తి చేసామన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మించడం ద్వారా ప్రజలు ఇబ్బంది పడకుండా డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, జడ్ పి టి సి నిర్మలమ్మ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడి గా మీతోనే వుంటా

**మీకు కష్టం వస్తే మీకు నేను తోడుగా వుంటా**



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :నియోజకవర్గములో సుమారు 2500కిలోమీటర్లు నడిచా..70వేల కుటుంబాలను సందర్శించాను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆశీస్సులు తీసుకున్నా..టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించండి.. వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి ఎం. ఎల్. ఏ అభ్యర్థి శ్రీ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల మండలం,మహాత్మాజిపురం,కుక్కలవారి పాలెం,దరివాదకొత్త పాలెం గ్రామములో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు.అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ..రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆదరాభిమానాలతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ లు భారీ మెజారిటీ తో విజయం సాధిసామన్నారు నెల ముందే టిడిపి జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గా చంద్రబాబు నాయుడు తనని ప్రకటించడం ఎంతో సంతోషముగా ఉన్నదని అన్నారు ఇంటింటికి తెలుగుదేశం మీ మాట నా బాట కార్యక్రమం లో భాగంగా ఇప్పటి వరకు నియోజకవర్గం లో సుమారు 2500కిలో మీటర్లు నడిచి ప్రతి కుంటుబాన్ని పలకరించి, వైసిపీ ప్రభుత్వం లో ప్రజలు పడుతున్న భాధలు అడిగి తెలుసుకున్నానన్నారు.అధికారం లో వున్నా కూడా ఎప్పుడు మీకు సేవకుడిని లాగానే వుంటానని అన్నారు. మీకు కష్టం వస్తే మీకు నేను తోడుగా ఉంటానన్నారు తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి సంకీర్ణ ప్రభుత్వంలో బాపట్ల నియోజకవర్గమును మోడల్ నియోజకవర్గంగా చేసే బాధ్యత తనదని అన్నారు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నానని నరేంద్ర వర్మ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, జనసేన సైనికులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**చింతలపూడి టిడిపి అభ్యర్థి సొంగా. రోషన్ కుమార్**

ఏలూరు వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని చింతలపూడి నుండి టిడిపి అభ్యర్థి గా విజయం సాధించిన తరువాత జిల్లాలో జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సొంగా రోషన్ కుమార్ జర్నలిస్ట్ లకు హామీ ఇచ్చారు. స్థానిక రెవిన్యూ భవన్ లో శుక్రవారం ఏపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ తొలి సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్ డి జబీవుల్లా (జబీర్) అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రోషన్ కుమార్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన జర్నలిస్ట్ లను ఉద్దేశించి మాట్లాడుతూ తాను చింతలపూడి నుండి ఎంఎల్ఏ గా గెలుపొందిన తరువాత జిల్లాలో జర్నలిస్ట్ ల ప్రధాన సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు. జిల్లాలో ప్రధానంగా ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జర్నలిస్ట్ ల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో పీజులలో రాయితీ వంటి ప్రధాన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని రోషన్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు జబీర్, కార్యదర్శి హరీష్,హౌజిల్లా



ఎపిడబ్ల్యూజెఎఫ్ కార్యవర్గ సభ్యులను రోషన్ కుమార్ కి పరిచయం చేసారు. అనంతరం ఆయనను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ముందుగా సీనియర్ జర్నలిస్ట్ ఎల్.వి. నాగకుమార్ ఆకస్మిక మృతి పట్ల జిల్లా కమిటీ సంతానం తెలిపారు. ఆయన మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటన్నారు. నాగకుమార్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢహసంతాపాన్ని తెలియజేసారు.

# పెన్షన్లు ఇంటి వద్ద ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే.

**చింతలపూడి వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు.**

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చింతలపూడి నగర పంచాయతీలోని నాగిరెడ్డి గూడెం, ఎన్టీఆర్ కాలనీ, సమ్మెటవారిగూడెం లో కార్యకర్తలు తో, ప్రజలతో మమేకం అయ్యి సమస్యలు వింటూ, అలాగే ఎన్టీఆర్ కాలనీ లో వైస్సార్ ఫెన్షన్ పంపిణీ కార్యక్రమం లో నియోజకవర్గం ఇంచార్జి విజయరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెన్షన్లు నేరుగా ఇంటి వద్దనే వాలంటీర్ల ద్వారా ఇచ్చేందుకు ఏర్పాటు చేయడం అభినందనీయమని , తెలుగుదేశం పాలనలో పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు గంటల తరబడి వ్యయ ప్రయాసలతో వేచి చూడాల్సి వచ్చేదే అని, జగన్ ప్రభుత్వం వచ్చాక అలాంటి ఇబ్బంది లేకుండా నేరుగా పెన్షన్ లబ్ధిదారులు ఇళ్ల వద్ద, నెల మొదటి తారీకు న లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా నాయకులను కార్యకర్తలను ఆయన కలుసుకుంటూ రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో మరలా జగనన్న ప్రభుత్వం తెచ్చుకునేందుకు ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి జగనన్న పంపిన పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్, అసెంబ్లీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్న కానుక ఇవ్వాలని కోరారు.ఈ



కార్యక్రమంలో చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ జానకి రెడ్డి, జడ్పిటిసి నీరజ, ఎంపీపీ డాక్టర్ రాంబాబు, సచివాలయాల మండల కన్వీనర్ టి. శ్రీనివాసరావు, చింతలపూడి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కొప్పుల నాగేశ్వరరావు, చింతలపూడి పట్టణ సచివాలయాల కన్వీనర్ నిమ్మగడ్డ. దుర్గారావు, వైయస్సార్ సిపి నాయకులు గడ్డమడుగుల.రాజేష్ నాయుడు, గంధం చంటి , మిరియాల దిలీప్,వెంప. కృష్ణ, రామరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సూపర్ సిక్స్ పథకాల పోస్టర్ ఆవిష్కరణ

చింతలపూడి సృజన న్యూస్ ప్రతిని ధి: ఏలూరు జిల్లా చింతలపూడి లో టీడిపి కార్యాలయంలో సూపర్ 6 పథకాల పోస్టర్ ను టీడిపి జనసేన పార్టీ ల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగా.రోషన్ కుమార్ అవిష్కరించారు.ఈ సందర్భంగా సొంగా. రోషన్ మాట్లాడుతూ చంద్రబాబు , పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన నిరుద్యోగులకు 3000 భృతి, స్కూల్ కి వెళ్లే ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు ఏడాదికి 15000, ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు 1500,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే బృహత్తర కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు అనంతరం నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి సూపర్ సిక్స్ పథకాల కిట్ ను బూత్ ఇంచార్జ్ లకు,క్లస్టర్ కన్వీనర్లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాటూరి. వెంకట్రామయ్య,లింగపాలెం మండల అధ్యక్షులు గరిమళ్ళ. చలపతిరావు, నగర పంచాయతీ అధ్యక్షులు పక్కాల. వెంకటేశ్వరరావు,చింతలపూడి టౌన్ ప్రధాన కార్యదర్శి బోడ



నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి కోండ్రు దేవా, ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పల్లి శ్రీను,మాజీ ఎంపీటీసీ కనువంతరెడ్డి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు లో విస్తృతంగా ప్రజా పోరు యాత్ర.

గూడూరు, వాస్తవ తెలంగాణ : గూడూరు నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న ప్రజాపోరు యాత్ర లో భాగంగా ఇంటింటికి నరేంద్ర మోడీ రూపొందించిన కేంద్ర ప్రభుత్వ పథకాలను బిజెపి నాయకులు చేరవేస్తున్నారు. శుక్రవారం గూడూరు అర్బన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు అరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో చెన్నూరులో ప్రజా పోరు యాత్ర గూడూరు డివిజన్ పరిధిలోని చెన్నూరు బజార్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, అరుంధతి పాలెం మాతమ్మ దేవస్థానం సెంటర్ పాటి మిట్ట సెంటర్ , వెస్ట్ గూడూరు మాలవ్య నగర్, పురవీధులలో జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ప్రజా పోరు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న రైతులకు అందిస్తున్న పీఎం కిసాన్, సుకన్య సమృద్ధి యోజన లాంటి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ యాత్రలో తిరుపతి జిల్లా పార్లమెంటు కన్వీనర్ ముని సుబ్రహ్మణ్యం, గూడూరు అసెంబ్లీ ప్రజాపోరు కన్వీనర్ బైరప్ప, కో కన్వీనర్ గాలి ప్రకాష్ నాయుడు,అర్బన్ మండల ఉపాధ్యక్షులు



ఐ సురేష్ బాబు,అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి ఈరిపోయిన వెంకటేష్ యాదవ్ , ఎస్సీ మోర్చా అధ్యక్షులు గంపల గోపికృష్ణ ,తిరుపతి జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి దండు అభిలాష రెడ్డి గారు అర్బన్ మండల ఓబీసీ ప్రధాన కార్యదర్శి నాగం హరికృష్ణ ,ఓబిసి ఉపాధ్యక్షులు కొండయ్య, సీనియర్ బిజెపి నాయకులు సాలాబక్షు శ్రీనివాసులు, ఏ.కిరణ్ కుమార్ రెడ్డి,బిజెపి నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా నాకు అవకాశం ఇయ్యండి ఉప్పాల మురళి గౌడ్

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :స్వతంత్ర అభ్యర్థిగా నాకు అవకాశం ఇయ్యండి ఉప్పాల మురళి గౌడ్:బీసీ బడుగు బలహీన సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పెద్దలు సలహాలు మేరకు పోటీకి సిద్ధంగా ఉన్నామని అన్నారు, అదేవిధంగా ఒక బీసీ సంక్షేమ సంఘం యువజన నియోజకవర్గ అధ్యక్షులుగా, బీసీ సంఘర్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులుగా, బీసీ సంఘాల సమైక్య కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా, జై గౌడ ఉద్యమ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, జై గౌడ్ సేన జాతీయ అధికార ప్రతినిధిగా, బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులుగా ప్రయాణం చేస్తూ ఉన్నాను,18 సంవత్సరాల సంఘంలో పనిచేస్తూ ప్రజాసంఘాలన్నిటితో సన్నిహితంగా ఉంటూ ఎక్కడ తప్పటడుగు వేయకుండా బీసీ బడుగు బలహీన వర్గాల ఐక్యత కోసం నా వంతుగా నేను కృషి చేస్తూ, కుల మతాలకతీతంగా అందరితో సన్నిహితంగా ఉంటూ ఎక్కడ విభేదాలకి తావు లేకుండా ప్రయాణం చేస్తూ, ది అమరావతి వాయిస్ తెనాలి డివిజన్ ఇన్చార్జిగా అదేవిధంగా బాపట్ల జిల్లా ఇన్చార్జిగా గత ఆరు సంవత్సరాల నుంచి ప్రయాణం సాగిస్తూ, ఏపీ జె యు ఆంధ్ర ప్రదేశ్



జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ప్రయాణం కొనసాగిస్తూ, అందరిలో ఒకడిగా రాబోయే రోజుల్లో స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని నియోజకవర్గ ప్రజలు ఆదరించి అభిమానిస్తారని మీ దీవెనలు మాకు మెండుగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

# ఆర్మూర్ లో ఉచిత యోగా శిక్షణ శిబిరము

ఆర్మూర్ మార్చ్ 01, వాస్తవ తెలంగాణ న్యూస్ :పరమ పూజ్య యోగ ఋషి స్వామి రామ్ దేవ్ జీ మహారాజ్,అపర ధన్వంతరి ఆయుర్వేద శిరోమణి ఆచార్య బాలకృష్ణ దివ్య ఆశీస్సు లతో తేది.01.03.2024 శుక్రవారము రోజున ఆర్మూర్ పట్టణము లోనిశ్రీ నాగ లింగెశ్వర ఆలయము ప్రక్కన ఉచిత యోగా,ఆసన, ప్రాణాయామ,ధ్యాన శిక్షణ శివిరమును స్ధానిక కౌన్సిలర్ లిక్కీ శంకర్ జ్యోతిప్రజ్జ్వలన చేసి ప్రారంభించడమైనది. తొర్తి బుచ్చన్న ( పతంజలి యోగా సమితి,ఇందూరు జిల్లా అధ్యక్షులు) 10 రోజులు ( 01.03.2024 నుండి 10.03.2024) ఉదయం 06.00గం.నుండి 07.30 వరకు మరియు సాయంకాలం 05.00గం.నుండి 06.30 వరకు ఉచిత యోగా శిక్షణ ఇస్తారు.యోగా శిబిరమునకు భారత్ స్వాభిమాన్ ట్రస్టు,ఇందూరు జిల్లా అధ్యక్షులు సామల సత్యనారాయణ గౌడ్,సీనియర్ యోగా మాస్టర్ జగన్మోహనరెడ్డి ,మహిళా పతంజలి యోగా సమితి,ఇందూరు జిల్లా అధ్యక్షురాలు సునీత, కార్యవర్గ



సభ్యులు ధోన్డి జయరాజ్, బి.గంగా మోహన్ మరియు యోగ సాధకులు పాల్గొన్నారు.

# ఖేఢ్ లో మొట్టమొదటిసారి అరుదైన శాస్త్ర చికిత్స లాప్రోస్కోపిక్ ద్వారా సర్జరీలు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ పట్టణంలో శుక్రవారం మొట్టమొదటిసారి అరుదైన శాస్త్ర చికిత్స లాప్రోస్కోపిక్ ద్వారా సర్జరీలు చేస్తున్నారు. శ్రీ దుర్గా లైఫ్ కేర్ హాస్పిటల్ నారాయణఖేడ్ వైద్యులు డాక్టర్. శివప్రసాద్ మరియు డాక్టర్. హరీష్ తోట బృందం తెలియపరుస్తున్నారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ...నారాయణఖేడ్ పట్టణ ప్రజలు లాప్రోస్కోపిక్ ఆపరేషన్ల కోసం ఎల్లారెడ్డి ,సంగారెడ్డి, బీదర్,హైదరాబాద్ కు వెళ్లి చేసుకుంటున్నారు కానీ మన నారాయణఖేడ్ లోనే ఎటువంటి ఆపరేషన్ లైన ఇక్కడే అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం విజయవంతంగా చేస్తున్నారు .ఈ సౌకర్యాలను నారాయణఖేడ్ పట్టణ మరియు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభ వేడుకలో తుంబూరు దయాకర్ రెడ్డి





ఖమ్మం వాస్తవ తెలంగాణ న్యూస్ : నగరంలోని కస్పా బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభోత్సవ వేడుకను శుక్రవారం నిర్వహించగా.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం డిప్యూటీ మేయర్ షేక్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్ కమర్తపు మురళి తో కలిసి మాట్లాడారు. ఆధునిక హంగులతో ఏర్పాటైన ఈ క్లాత్ మార్ట్ అనతి కాలంలోనే విశేష జనాదరణ పొందాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్లు ఉండాలని, ధరలు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండాలని మార్ట్ నిర్వాహకులకు దయాకర్ రెడ్డి సూచించారు.

# బాలాజీ వెంకటేశ్వర స్వామివారికి శ్రీమత్ గీతా జ్ఞాన యజ్ఞము,రుద్రాభిషేకం

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి):- బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం టెంపుల్ అల్వాల్లో శ్రీమత్ గీతా జ్ఞాన యజ్ఞము శ్రీమత్ భాగవత కథ సప్తహం లో భాగంగా రుద్రాభిషేకం మరియు జ్ఞాన యజ్ఞం నిర్వహించారు హిందూ ధర్మ పరిరక్షణ లోక కళ్యాణం కోసం ఈ మహాక్రతువును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయము భగవద్గీత భక్త సమాజము అల్వాల్ బ్రాహ్మణ సంఘము అల్వాల్ వైశ్య సంఘము అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రామాంజనేయ ట్రస్టు అల్వాల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలియపరిచారు. ఈ మహా క్రతువు లో శాస్త్రుల రఘురాం శర్మ,పెద్ది రఎ-సేష్,నరేందర్ రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# విప్లవ పార్టీల బహిరంగ సభను జయప్రదం చేయండి వాల్పోస్టర్ విడుదల

కూసుమంచి వాస్తవ తెలంగాణ:మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరుగు మూడు విప్లవ పార్టీల యూనిటీ ఆలిండియా మహా-సభలు జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గోడ పోస్టర్లు అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పాలేరు డివిజన్ నాయకులు కామ్రేడ్ తిమ్మిడి హనుమంతరావు. అరుణోదయ సాంస్కృతిక సమైక్య




రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆరంపల వెంకన్న. మండల నాయకుడు తుపాకుల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1/3/2024

# మహాత్మ జ్యోతి పూలే పాఠశాల హాస్టల్ వసతి అకస్మిక తనిఖీ చేసిన ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామ శివారు శుక్రవారం మహాత్మ జ్యోతి పూలే పాఠశాల వసతి గృహాన్ని అకస్మిక తనిఖీ చేసి కావలసిన అవసరాలు బిల్డింగ్ స్థితిగతులను మేను ప్రకారం భోజనాలు నీటి వసతి విద్యా అవసరాలకు అవసరాలు తెలుసుకొని పాఠశాల విద్యార్థినిలకు వారికి అందుతున్న సదుపా-యాల గురించి విద్యార్థినిలకు అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

ఖమ్మం వాస్తవ తెలంగాణ :ది.01.03.2024 ముదిగొండ మండలం సీతారాంపురం లో రూ.2.20 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, మరియు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు గారు తదితరులు పాల్గొన్నారు.



# గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించిన బిఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో గృహ జ్యోతి పథకాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....సున్నా కరెంట్ బిల్లులకు రంగం సిద్ధమైంది. విద్యుత్తు బిల్లులతో ఆహార భద్రత(రేషన్) కార్డు అనుసంధానమైన వినియోగదారులకు గృహజ్యోతి వర్తించనుంది. 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడకం ఉన్న అందరికీ ఈ నెల సున్నా బిల్లు రానుంది. ఈ మేరకు బిల్లింగ్ సాఫ్ట్వేర్లో మార్పులు చేశారు. అందుకోసం కొత్త బిల్లింగ్ యంత్రాలు కొనుగోలు చేశారు. వీటి పనితీరును ఇప్పటికే ప రి శీ లి ం చి న ట్ల అధికారులు తెలిపారు. టెస్టింగ్ కోసం సున్నా బిల్లులు జారీ చేసి చూశా-రు. అంత సక్రమంగా ఉ న్నట్లు ఇంజినీర్లు నిర్ధారించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి 1 శుక్రవారం నుంచి ఈ ప్రక్రియ అన్ని సెక్షన్లలో ప్రారంభించాలని సీఎండీ ఆదేశించారు అని %ఖువ% నారాయణ తెలిపారు . గురువారం అర్ధరాత్రి వరకైనా సరే ఫిబ్రవరి నెల ఖాతాలను ముగించి.. మార్చి వివరాలను బిల్లింగ్ యంత్రాల్లో లోడ్ చేయాలని ఆదేశించారు. నియోజకవర్గం లోని అని మండలలో గృహ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ప్రజాపాలనలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టు బడి ఉచిత విద్యుత్ అమలు చేయడం జరిగింది అని తెలిపారు . ప్రభుత్వం ఆహార భద్రత కార్డు ఉన్నవారికే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అని ప్రకటించడంతో.. ఇప్పటివరకు 11 లక్షల మందే ఈ పథకానికి అర్హులుగా తేలారు. అర్హత ఉండి సున్నా బిల్లు రాకపోతే.. మున్సిపల్, మండల కార్యాలయాల్లో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఆహార భద్రత కార్డు, దీనికి లింక్ చేసిన ఆధార్, గృహ విద్యుత్తు కనెక్షన్ల నంబర్ను దరఖాస-్తతోపాటు సమర్పించాలి. వీటిని విద్యుత్తు సిబ్బంది పరిశీలించి అర్హుల జాబితాలో చేరుస్తారు. తర్వాతి నెల నుంచి సున్నా బిల్లు వస్తుంది. అవసరమైతే సవరించిన బిల్లు జారీచేస్తారు. వీరు బిల్లు కట్టలేదని ఎలాంటి బలవంతపు చర్యలు ఉండవని కూడా సర్కారు ప్రకటించింది.. ప్రతి నెలా ఇచ్చిన మాదిరే మీటర్ రీడర్, సిబ్బంది వినియోగదారుడు ఇంటికి వచ్చి రీడింగ్ నమోదు చేస్తారు. మొత్తం వాడిన యూనిట్లు, అందుకయ్యే ఛార్జీ, సేవా రుసుములు, విద్యుత్తు సుంకం వంటి వివరాలన్ని ఎప్పటిలాగే నమోదు చేస్తారు. 200 యూనిట్లలోపు అయితే గృహజ్యోతి సబ్సిడీ ఎంత అనేది ఉంటుంది. ఆ తర్వాత నికర బిల్లు దగ్గర సున్నా చూపిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో విద్యుత్ అధికారులు సిబ్బ%శీ%దీ నాయకులు తదితరులు పాల్గొన్నారు ..



# పిండిప్రోలు లో నూతన హెరిటేజ్ కంపెనీ వారి మిల్క్ సెంటర్ ప్రారంభం

వివాహాది శుభకార్యాలకు ఫంక్షన్లకు ఆర్డర్ పై సప్లై చేయబడును తిరుమలాయపాలెం న్యూస్ :మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంబడి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదుట నూతన అంగులతో హెరిటేజ్ కంపెనీ వారి మిల్క్ సెంటర్ ను ప్రారంభించారు. నిర్వాహకులు ఊడుగుల బిక్షం ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలకు ఫంక్షన్లకు మొదలగు కార్యక్రమాలకు ఆర్డర్లపై నాణ్యమైన పాలు పెరుగు మిల్క్ ప్రోడక్ట్ అందించబడును సుమారు 10 సంవత్సరాల అనుభవం కలిగి వ్యాపారం నిర్వహిస్తున్నానని వేసవికాలంలో శుభకార్యాలకు కూల్ వాటర్ ను సప్లై చేయబడును పాలు పెరుగు కోసం ఎక్కడో పట్టణాలకు వెళ్ళవలసిన అవసరం లేదని సామాన్యులకు అందుబాటులో ఎన్ని లీటర్లైనా ఎన్ని కేజీల పెరుగు బకెట్లు అందిస్తామని ఆయన తెలిపారు. అత్యవసరమైతే ఇంటి దగ్గరకు సప్లై చేపిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సౌకర్యం 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. పరిచర




ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వినియోగించుకోగలరు.ఉడుగుల బిక్షం ఫోన్ నెంబర్ : 9666512468

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028